# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 160 | పేజీలు : 8 | వెల : రూ.2/- సోమవారం 06 జూలై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool



## మెట్రోపై ప్రత్యేక చొరవ చూపండి

● తెలంగాణకు ఫేజ్-1 ● అప్పగింతలో వేగం పెంచాలి ● ఫేజ్-2 నిర్మాణానికి తక్షణమే అమోదం తెలపాలి ● ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్షణమే నియమించండి ● ఆలస్యమయ్యేకొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ● కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి వేర్వేరు లేఖలు



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 05:** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-1ను తెలంగాణకు బదిలీ చేసే విషయంలో వేగం పెంచాలనీ, ఫేజ్-2 నిర్మాణానికి తక్ష?ణమే ఆమోదం తెలపాలని ఆయన విన్నవించారు. ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేసే కొద్దీ మెట్రో రైలు ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ఉందని మిగతా2లో...

## నన్ను, పవన్‌ను తిట్టించడానికి వైసీపీ ఫండింగ్: సీఎం చంద్రబాబు



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 05:** మీడియాతో చిట్‌చాట్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను తిట్టించడానికి వైసీపీ పార్టీ సోషల్ మీడియా బ్యాచ్‌కి భారీగా ఫండింగ్ ఇస్తోందని అన్నారు. డబ్బులు ఎరచూపి తమపై దుష్ప్రచారం చేయిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా2లో...

## వచ్చే మూడు రోజులు వర్షాలు..

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 05:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని, ఇది ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతానికి సమీపంలో కేంద్రీకృతమై మిగతా2లో...



## మజ్లిస్ అంటే భయమా? ప్రేమా?

- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 05:** సల్కం చెరువు బఫర్ జోన్ లో బారిస్టర్ ఫాతిమా ఒవైసీ విద్యా సంస్థలు ఉన్నట్లు తీవ్ర ఆ రోపణలు వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మజ్లిస్ అంటే భయమా? ప్రేమా? లేక రెండూ ఉన్నా యా? అని ఆయన ఆదివారం 'ఎక్స్' వేదికగా రాష్ట్ర ప్ర భుత్వాన్ని ప్రశ్నించారు. మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకునే మిగతా2లో...


## కేసీఆర్‌పై కక్షతోనే కాళేశ్వరం మోటార్లు నడపడంలేదు?

- వారం రోజులు అప్పగిస్తే రాష్ట్రమంతా నీళ్లు పారిస్తాం

● మేడిగడ్డతో అవసరం లేకుండానే కన్నెపల్లి నుంచి నీటి తరలింపు సాధ్యం ● ప్రభుత్వం స్పందించకుంటే 50వేల మందితో పంప్‌హౌస్ ముట్టడి : బీఆర్ఎస్ వర్కింగ్ ● ప్రెసిడెంట్ కేటీఆర్ పంప్‌హౌస్ పరిశీలన



**మహదేవపూర్/ జనగామ/అదిలాబాద్,మన జనప్రగతి జూలై 05:** కేసీఆర్‌పై ఉన్న రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లను నడపడంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల బృందం జయశంకర్ ?భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించింది.. ఈ సందర్భంగా ?ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం 98వేల క్యూసెక్కుల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని తెలిపారు. ఎంతటి కరువులోనైనా నీటి నిల్వ ఉండే అద్భుతమైన ప్రాంతం కన్నెపలి అని, మేడిగడ్డ మిగతా2లో...



## దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

**సియోల్,మన జనప్రగతి జూలై 05:** సౌత్ కొరియాలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. సియోల్‌లో ఇవాళ (ఆదివారం) మంత్రి లోకేశ్‌తో దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంసంగ్, ఎల్‌జీ, ఎస్‌కే, ఏఎస్ఐపీ-ఏపీఏసీటీ ఓశాట్‌ల ఆధారంగా ఇండియా సెమీకండక్టర్ మిషన్, ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0 కోసం చర్యలు చేపట్టాలని మిగతా2లో...

## మేడిగడ్డలో నీరు నింపడం అసాధ్యం

ప్రమాదమని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించింది

పొరపాట్లను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

2027 లోగా కాళేశ్వరం మరమ్మతులు పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 05:** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఈ ఏడాది నీరు నింపడం సాధ్యం కాదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచివాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 'మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లో లోపాలున్నాయని నిపుణులు తెలిపారు. నీరు నిల్వ చేస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుంది. భద్రాచలంతో పాటు దాదాపు 40 గ్రామాలు మునిగిపోతాయని ఇంజినీర్లు చెప్పారు. ప్రాజెక్ట్ నాణ్యతతో నిర్మించి ఉంటే వినియోగించేందుకు మాకు అభ్యంతరం లేదు. బ్యారేజీల గేట్లు దింపే మిగతా2లో...



## మేడిగడ్డపై బిఆర్ఎస్ నాయకుల రాజకీయ డ్రామాలు: మంత్రి సీతక్క

**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 05:** మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో బిఆర్ఎస్ నాయకులు రాజకీయ డ్రామాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేయడం లేదని, ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ ఏకైక లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం లేదని, ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ స్పష్టమైన సూచనలు ఇచ్చిన తర్వాత కూడా మిగతా2లో...

## ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఆ కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ● ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబాటు ● 361 మంది లబ్ధిదారులకు 2 బీహెచ్‌కే పట్టాల పంపిణీ : మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్




**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 05:** ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదలు ఉపాధి పొందుతున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహాలు నిర్మించి అందజేస్తామని తెలిపారు. ఇందుకోసం అవసరమైతే విలువైన ప్రభుత్వ భూములను కేటాయించడానికీ వెనుకాడబోమన్నారు. ఆదివారం హైదరాబాద్ జిల్లా మిగతా2లో...

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
06 - 07 - 2026

# మెట్రోపై ప్రత్యేక చొరవ చూపండి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మనోహర్‌లాల్ ఖట్టర్, జి.కిషన్‌రెడ్డిలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం వేర్వేరుగా లేఖలు రాశారు. గత నెల 23, 24 తేదీల్లో కిషన్‌రెడ్డి సమక్షంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్‌తో జరిగిన సమావేశాల్లో హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 బదిలీ, ఫేజ్–2 విస్తరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, వాటిల్లో ఏ ఒక్కటీ అమల్లోకి రాలేదని సీఎం ఎత్తిచూపారు. ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ (ఎస్‌బీఐ క్యాప్స్)కు హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 విలువ నిర్ధారణ, ఆర్థిక పరిస్థితుల సమీక్ష, తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు అవసరమైన ఆర్థిక పరిశీలన బాధ్యతలు అప్పగించేందుకు అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు.ప్రస్తుతమున్న అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలుగా మార్చే రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాప్స్ పరిశీలించాలంటూ నిర్ణయించిన విషయాన్ని ప్రస్తావించారు. మెట్రో ఫేజ్–2 నిర్మాణానికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయని వివరించారు. అందుకే అదే సంస్థ ద్వారా అవసరమైన ఆర్థిక నమూనా, దీర్ఘకాలిక రుణాలు, నిధుల సమీకరణ మార్గాలు, ప్రాజెక్టు అమలుకు కావాల్సిన ఆర్థిక వ్యూహాన్ని రూపొందించాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్)ను వెంటనే ఖరారు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ వ్యవహారాన్ని సమన్వయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మున్సిపల్ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించినట్టు పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు కేంద్రం ఎస్‌బీఐ క్యాప్స్‌ను అధికారికంగా నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను కూడా ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి పంపలేదని గుర్తుచేశారు. దీంతో మెట్రో ఫేజ్–1 బదిలీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందనీ, రోజువారీ నిర్వహణలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌బీఐ క్యాప్స్ జాప్యం వల్ల మెట్రో ఫేజ్–2 సమగ్ర ప్రాజెక్టు నివేదికలకు కేంద్ర అనుమతులు కూడా ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల నిధుల సమీకరణ ముందుకు సాగట్లేదనీ, ప్రాజెక్టు ప్రారంభం మరింత ఆలస్యమవుతున్నదని తెలిపారు. ఇలా ఆలస్యమయ్యే కొద్దీ ధరల పెరుగుదల, వడ్డీ భారం, నిర్మాణ సామగ్రి వ్యయం పెరగడం వంటి కారణాలతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటనీ, పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, విస్తరిస్తున్న నగర పరిధి, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే మెట్రో విస్తరణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఫేజ్–1 బదిలీ పూర్తయి, ఫేజ్–2 వేగంగా అమలైతే నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా నగరాభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని సీఎం కోరారు.

# కేసీఆర్‌పై కక్షతోనే కాళేశ్వరం మోటార్లు నడపడంలేదు?

(మొదటి పేజీ తరువాయి)

బ్యారేజీతో అవసరం లేకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేసి ఫ్లడ్ ఫ్లో ద్వారా మిడ్ మా నేరు, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని పేర్కొన్నారు. నీళ్లు ఇవ్వాలని రైతులు, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, రసమయి బాలకి షన్ కోరినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కన్నెపల్లి పంపులు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయనే విషయం కాంగ్రెస్ నాయకులకు కూడా తెలుస న్నారు. ఒకవేళ నీళ్లిస్తే రైతులకు యూరియా, మద్దతు ధర, బోనస్, 24 గంటల కరెంట్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ మోటా ర్లు ఆన్ చేయడం లేదని ఆరోపించారు. ఎన్డీఎస్ఏ నివేదికలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందన్నారు. కేసీఆర్‌కు వారం రోజు లు కాళేశ్వరం ప్రాజెక్టును అప్పగిస్తే రాష్ట్రమంతటా నీళ్లు పారిస్తామని సవాల్ విసిరారు.

**హైదరాబాద్‌కు తాగునీటి సంక్షోభం**

రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తాము మూడు నెలల క్రితమే హెచ్చరించామని కేటీఆర్ గుర్తు చేశారు. ఉమ్మడి ఏడు జిల్లాలకు సాగునీటితో పాటు హైదరాబాద్ కు తాగునీరు అందించే సామర్థ్యం కాళేశ్వరానికి ఉందన్నారు. కాంగ్రెస్ చేతకానితనం వల్ల ప్రాజెక్టును పడావు పెట్టడంతో హైదరాబాద్‌లో రోజుకు 15 వేల వాటర్ ట్యాంకర్లు తిరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే తీవ్ర తాగునీటి సంక్షోభం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రూ.94 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే .. అందులో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడంపై కేటీఆర్ మండిపడ్డారు. 'సీఎం రేవంత్‌రెడ్డికి సోయి ... మంత్రి ఉత్తమ్‌కమార్‌రెడ్డికి స్పృహ ఉందా..అని ప్రశ్నించారు. కాళేశ్వరం వల్లే రాష్ట్రం వరి ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటి నెంబర్ వన్ స్థానాని కి చేరిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సుంకిశాల గోడ కూలినా, వట్టెం పంప్‌హౌస్ కొట్టుకుపోయినా, ఎస్‌ఎల్బీసీ టన్నెల్ కూలి ఎనిమిదిమంది చనిపోయినా పట్టించుకోని ప్రభుత్వం, కాళేశ్వరంపై మాత్రం విషం చిమ్ముతోందని ధ్వజమెత్తారు. కక్షపూరిత రాజకీయాలు పక్కన పెట్టి కన్నెపల్లి మోటర్లు నడపాలని, లేనిపక్షంలో 50 వేల మంది రైతులతో కలిసి పంప్‌హౌస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. పర్యటనలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకలు, ప్రజలు పాల్గొన్నారు.

**కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటన ఉద్రిక్తం**

కేటీఆర్ కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటన సందర్భంగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పంప్‌హౌస్ సందర్శనకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేటీఆర్ కాన్వాయిను పెంబర్తి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి, కేటీఆర్‌తో పాటు వస్తున్న బీఆర్ఎస్ నాయకలు, కార్యకర్తలు, రైతుల వాహనాలను పలుచోట్ల నిలిపివేశారు. పెంబర్తి వద్ద రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో కేటీఆర్ కాన్వాయి ముందుకు సాగలేకపోయింది. దీంతో కేటీఆర్ వాహనం దిగి పోలీసు అధికారులతో మాట్లాడారు. అంతలో అక్కడికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# మేడిగడ్డలో నీరు నింపడం అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి లేదు. నీరు నిల్వ చేయకుండా ఎత్తిపోయడం సాధ్యం కాదు' అని ఉత్తమ్ ఈ సదర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల కక్కుర్తితో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత కమీషన్ల కోసమే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని విమర్శించారు. ఎక్కువ ఖర్చు చేస్తే ఎక్కువ కమీషన్లు వస్తాయని భావించి చేసిన తప్పిదం ఉత్తర తెలంగాణకు శాపంగా మారిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాల ఆయకట్టుకు కూడా నీరివ్వలేక పోయారని ఎద్దేవా చేశారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ సాగర్, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, నెట్టెంపాడు, డిండీ మొదలగు ప్రాజెక్ట్‌లన్నీ అసంపూర్తిగానే ఉన్నాయని గుర్తు చేశారు.తాము అధికారంలో వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వివరించారు. 'ఉల్టా చోర్ కొత్వాల్‌కు దండే' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది కూడా ఆయన హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు ఆన్ చేసి నీరివ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టును సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాళేశ్వరం సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ఇంజినీరింగ్ కోణంలో చూడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలక అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారాహిత్య మని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 ఏప్రిల్ 24న కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ పూర్తి స్థాయి నివేదిక ఇస్తూ పలు సిఫారసులు చేసిందని మంత్రి గుర్తు చేశారు. అది చేసిన సూచనల మేరకు గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ సర్వేలు, 80 మీటర్ల లోతు వరకు బోర్ హోల్స్, హైడ్రాలిక్ మోడలింగ్, కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్, డిజిటల్ ట్విన్ సిమ్యులేషన్లు వంటి అత్యాధునిక పరీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ పనులను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్), ఐఐటీ ముంబాయి, ఎన్‌డీఎస్‌ఏ, కేంద్ర జల సంఘం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. భద్రతపై పూర్తి స్థాయి నమ్మకం వచ్చిన తర్వాతే బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకొని పంపింగ్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. అపోహలు సృష్టించే రాజకీయ ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ వద్ద కనిష్ట పాండ్ లెవెల్ లేకపోవడంతో కన్నెపల్లి పంపింగ్ అసాధ్యంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో డిజైన్లను ఖరారు చేసి, వరదలు తగ్గిన వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని వివరించారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఆ కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, మాజీద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలతో కలిసి మంత్రి 361 మంది లబ్దిదారులకు 2 బీహెచ్‌కే గృహాల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. పేదలు వివిధ వృత్తుల ద్వారా ఉపాధి పొందుతున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహాలు నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇందుకోసం అవసరమైన ప్రభుత్వ భూములను వినియోగిస్తామని చెప్పారు. గత పదేండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తూ పేదలు పడిన ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ఆ ఆలస్యానికి ప్రభుత్వ ప్రతినిధిగా విచారం వ్యక్తం చేస్తున్నానని, ఇకపై సంక్షేమ పథకాల అమలులో జాప్యానికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి కుటుంబానికి 48 గంటల్లోనే రేషన్ కార్డు జారీ చేస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మరో రెండు లక్షల సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు.

వాంబే హౌసింగ్, జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కింద నిర్మించిన పాత భవనాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త గృహాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కొత్త ఇండ్ల కేటాయింపులో వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ.. పేదలకు శాశ్వత నివాసం కల్పించడం సామాజిక న్యాయంలో భాగమని, ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తుందన్నారు.ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ.. మొత్తం 361 మంది లబ్దిదారులకు గృహాల పట్టాలు పంపిణీ చేసినట్టు తెలిపారు.

ఇందులో చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడ మండలానికి చెందిన 187 మంది, నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్ మండలానికి చెందిన 79 మంది, నాచారం కాలనీకి చెందిన 95 మంది లబ్దిదారులు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ కుమార్, వాల్మీకి బోయ కార్పొరేషన్ వైస్ చైర్మెన్ నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ నారాయణ, హైదరాబాద్ ఆర్డీఓ రామకృష్ణ, సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరామ్, ఖైరతాబాద్ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ జ్యోతి, బండ్లగూడ తహసీల్దార్ ప్రవీణ్, గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల అధికారులులు, పాల్గొన్నారు.

# నన్ను, పవన్‌ను తిట్టించడానికి వైసీపీ ఫండింగ్: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. రాష్ట్రంలో సైబర్ దాడులు, అసభ్య పోస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# వచ్చే మూడు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే 24 గంటల్లో ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. దీని ప్రభావంతో వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.వర్షాలు కురిసే సమయంలో గంటకు 50–60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నది. భారీ వర్షాలు కురుసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, రాబోయే మూడ్రోజులు గుజరాత్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లోని ప్రాంతాలకు విస్తరిస్తాయని వెల్లడించింది.

# మజ్లిస్ అంటే భయమా? ప్రేమా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఆయన దుయ్యబట్టారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమీషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీని కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని ఆయన దుయ్యబట్టారు. రేవంత్ సర్కార్ సెలక్టివ్ గవర్నెన్స్ (పక్షపాత పాలన)కు హైడ్రా ఓ ఉదాహరణ అని తెలిపారు.సామాన్య ప్రజల విషయంలో మాత్రం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, కఠినంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బారిస్టర్ ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ విషయంలో మాత్రం మౌనంగా ఉంటూ మీనమేషాలు లెక్కిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర హైకోర్టు పలుమార్లు జోక్యం చేసుకుని ప్రభుత్వ జాప్యంపై చీవాట్లు పెట్టినా ప్రభుత్వ తీరులో రావడం లేదని, హైడ్రా, విద్యా శా ఖ సహా పలు శాఖల నుంచి వివరాలు కోరినా సామాన్య ప్ర జల విషయంలో చూపే తొందరపాటును ఫాతిమా కాలేజ్ వ్యవహారంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చూపించడం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మజ్లిస్ పార్టీని యా వత్ ముస్లిం సమాజానికి ప్రతినిధిగా భావిస్తున్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఇది పూర్తిగా తప్పు. హైడ్రా చర్యల వల్ల పేద ముస్లింల ఇళ్లు కూడా కూల్చివేయబడ్డాయని, వారి జీవనోపాధి దెబ్బతిన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమయంలో వారి తరఫున మజ్లిస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆ యన తెలిపారు.కానీ ఒవైసీ సోదరుల ఆస్తుల విషయంలో మాత్రం ఈ రెండు పార్టీలు ఒకే ఆలోచనతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ముస్లిం సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమలేదని, తమ మిత్రుడైన ఒవైసీకి ఇబ్బంది కలగకూడదన్నట్లుగా, మజ్లిస్ ప్రయోజనాలకు కాపాడేలా రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని స్పష్టంగా అర్థమవుతోందని ఆ యన పేర్కొన్నారు. ఫాతిమా విద్యా సంస్థల వ్యవహారం కాం గ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలను, మజ్లిస్ ద్వం ద్వ వైఖరిని బట్టబయలు చేసిందని ఈ రెండు పార్టీలకు తా ము ముస్లిం సమాజానికి ప్రతినిధులం అని చెప్పుకునే హ క్కులేదని ఈ విషయం తేటతెల్లం చేసిందని తెలిపారు.


# దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

గౌరంగలాల్ దాస్‌ని లోకేశ్ కోరారు. ఇందుకు అనుగుణంగా కొరియన్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు, చిప్ దిగ్గజాలను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఏపీలో శ్రీసిటీ, నాయుడుపేట, కొప్పర్తి, విశాఖపట్నంలో రెడీ టు యూజ్ క్లస్టర్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీసిటీ, ఆంధ్ర విశ్వవిద్యాలయాలతో కలిసి కొరియా–అనుసంధాన నైపుణ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఏప్రిల్ 2026లో సౌత్ కొరియా అధ్యక్షుడు లీ జే–మ్యుంగ్ భారత్ పర్యటన సందర్భంగా 'కొరియా ఎన్‌క్లేవ్'కు సిద్ధంగా ఉన్నామన్నారు. కొరియన్ చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం ఉద్దేశించిన ప్లగ్–అండ్–ప్లే టౌన్‌షిప్‌కు శ్రీసిటీలో ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కొరియా ప్రాధాన్యతారంగ పరిశ్రమలను ఏపీకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని ఈ సందర్భంగా గౌరంగలాల్ దాస్‌ను కోరారు. అనంతపురంలో కియా, హ్యుందాయ్ మోబిస్ ఆటో–ఈవీ క్లస్టర్‌ను విస్తరించడంపైనా వారిద్దరూ చర్చించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తీరంలో హెచ్‌డీ హ్యుందాయ్ తరహా గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్, బ్యాటరీ/గ్రీన్–హైడ్రోజన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేశ్ సూచించారు. ఏపీ–సౌత్ కొరియా మధ్య సంబంధాల బలోపేతానికి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొరియా ప్లస్, ఖూ=ూ, భారత్–కొరియా పారిశ్రామిక సహకార కమిటీలను అనుసంధానిస్తూ ఒక ప్రత్యేక ఏపీ–కొరియా డెస్క్ ఏర్పాటు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. 10న నిర్వహించే సియోల్ ఇన్వెస్టర్ రోడ్‌షో, +2+ అవగాహన ఒప్పందాల వైపు మళ్లించేలా చొరవ చూపాల్సిందిగా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌కి మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# మేడిగడ్డపై బిఆర్ఎస్ నాయకుల రాజకీయ డ్రామాలు: మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)



బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీలో నీటిని నిల్వ చేయొద్దని, కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు హెచ్చరించారని గుర్తుచేశారు.అయినప్పటికీ కెటిఆర్, కెసిఆర్‌లు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరంగా కాకుండా బిఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా మారిందని ఆరోపించారు. లక్షన్నర కోట్లు ఖర్చుపెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరమైందన్నారు. మేడిగడ్డ కుంగిపోవడం, పంపులు మునిగిపోవడం, వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా కావడం బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతికి శాశ్వత సాక్ష్యాలన్నారు. ఇది నీళ్ల ఎత్తిపోతల పథకం కాదని, నిధుల ఎత్తిపోతల పథకమని తెలంగాణ ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కెటిఆర్ ఒక మాట, కెసిఆర్ మరో మాట మాట్లాడుతున్నారని, నిజంగా తమ మాటలపై విశ్వాసం ఉంటే ఢిల్లీలోని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎదుట తమ వాదనను నిరూపించాలని సవాల్ విసిరారు. మీడియా కెమెరాల ముందు డ్రామాలు చేయడం కంటే నిపుణుల ముందు నిలబడి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ప్రకటిత ఇంజినీర్ల మాటలు వినదని, నిపుణుల సూచనల మేరకే ముందుకుసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక శిబిరాల క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 05:-** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు.ఆదివారం జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నగరంలోని రామచంద్ర మిషన్ సమీపంలోని స్వర్ణవార్డు47 సచివాలయం, కేంద్రీయ విద్యాలయ పాఠశాల, బిషప్ చర్చ్ సెయింట్ జోసెఫ్ పాఠశాల, సోమిశెట్టి నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలోని స్వర్ణవార్డు47,అలాగే డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక శిబిరాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలు సమర్పించే దరఖాస్తులు, అవసరమైన ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి వెంటనే సంబంధిత పోర్టల్‌లో డిజిటలైజ్ చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, వార్డులు, కాలనీల్లో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అధికారులు, బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బి.ఎల్.ఓకు సహాయకులుగా ఐసీడీఎస్,మెప్మా, డ్వామా, డీఆర్‌డీఏ తదితర శాఖల నుంచి సిబ్బందిని కేటాయిం చడం జరిగిందని, వారి సేవలను వినియోగించుకుని సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు.ఈ తనిఖీలలో కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వినాయక ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**





**పత్తికొండ మన జనప్రగతి జూలై 05:-**రానున్న కాలంలో సీజనల్ వ్యాధుల బెడద ఎక్కువగా ఉంటుందని ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా అవి సోకకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చిలకల సాయికిరణ్, సాయి మంజునాథ్,డాక్టర్ దాస్, స్త్రీ వ్యాధి వైద్యురాలు షబానా అన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా పత్తికొండ కర్నూలు రహదారిలో వెలసిన వినాయక ఆసుపత్రిలో డాక్టర్స్ డే ను పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు ప్రజలను పరీక్షించి వారికున్న సమస్యలను గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు భారీగా ఈ వైద్య శిబిరానికి వచ్చి తమ ఆరోగ్యాలను పరీక్షించుకున్నారు. వినాయక ఆసుపత్రి సేవలు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆసుపత్రి నిర్వాహకులు హరి,బాలప్ప తెలిపారు.ఉచిత వైద్య శిబిరంలో ప్రజలను పరిష్కరించి వారికి ఉచిత మందులు అందించడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసి వినాయక ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- ఈదుముడికి పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని నాయకుల పిలుపు**



**పత్తికొండ మన జనప్రగతి జూలై 05:-**మండలంలోని పందికొన గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రామకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కోట్లాది మంది మాదిగలను ఏకం చేస్తూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ నిరంతర పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు.మాదిగలపై జరుగుతున్న అన్యాయాలు, కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక సమస్యలపై ఉద్యమిస్తూ, మాదిగ సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తితోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని అన్నారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులికొండ మాట్లాడుతూ, జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడిలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచి, ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో మాదిగలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.ఉమ్మడి కర్నూలు జిల్లా కన్వీనర్ నరసింహులు మాట్లాడుతూ..గ్రామ గ్రామాన తిరుగుతూ మాదిగల్లో ఉద్యమ చైతన్యం కల్పిస్తున్నామని, ఏబీసీడీ వర్గీకరణ అమలు సాధన లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో మాదిగలు ఈదుముడి పుణ్యక్షేత్రానికి తరలివచ్చి వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉచ్చురప్ప, ముత్యాల ప్రసాద్, నరశ్యామల, రామాంజినేయులు, మండల నాయకులు నరసింహులు, రంగస్వామి, గిరిప్రసాద్, రంగయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# గోవధ నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

**బద్వేలు మన జనప్రగతి జూలై 05:** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్డులోని బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న బద్వేలు పెద్ద మసీదు వెనుక రౌఫ్ అనే వ్యక్తి మరియు అతని సహచరులు కలసి గోమాతలను అక్రమంగా తీసుకొని వచ్చి వధించుతున్నారు. విషయం తెలుసుకున్న మన హిందూ సంఘాలు అందరూ ఒక్కటై ఈ గోవధను అడ్డుకోవడం జరిగింది. గోవధ చేయడం తప్పు, నేరం అని వివరంగా చెప్పినప్పటికీ ఏమాత్రం లెక్కచేయక గోవధే ధ్యేయముగా ఒక ఆవును వధించడం జరిగింది. వీరికి శిక్ష పడాలని శంకల్పముతో ఈరోజు ఉదయం 10:00 గంటలకు హిందూ సంఘాల పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో విశ్వ హిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీ, భజరంగ్ దళ్, ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము, అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకులు, కార్యకర్తలు బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి గోవధ చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని బద్వేలు అర్బన్ ఇన్స్పెక్టర్ చిరంజీవి గారిని కోరగా అతను తక్షణమే స్పందించి



గోవధ చేసిన రౌఫ్ గతములో కూడా పలు కేసులు ఉన్నాయని,బైండొవర్ తదితర నేర చరిత్ర ఉన్నాదని కేసును నమోదు చేయామని, బద్వేలు మండల తహసీల్దారు గారితో కూడా సంప్రదించామని, గోవధ జరిగిన దానిని పోస్టుమార్టం పరీక్ష నిమిత్తం పంపామని, నిందుతున్ని అరెస్టు చేశామని, ఎఫ్.ఐ.ఆర్ నెంబర్.101/2026 గా కేసు నమోదు చేశామని, త్వరలో రిమాండుకు పంపుటకు తగు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో బద్వేలు పట్టణములో ఇలాంటి గోవధ జరుగకుండా తగు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంరామని తెలియజేసారు.ఈ కార్యక్రమములో బద్వేలు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బద్వేలు ఖండ కార్యవాహ అక్కి సంజీవ రెడ్డి, బద్వేలు ఖండ సంఘటన ప్రముఖ్ సాకి ఈశ్వరయ్య, బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, శ్రీరాములు, బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, పట్టణ జనరల్ సెక్రటరీ మేడిపోయిన ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ముఖం శ్రీనివాస్ కుమార్ రాయల్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యవాహ పత్తిపాటి నరసింహులు,పోకూరి తిరుపాలయ్య బద్వేల్ మండల విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పెద్ది సుధాకర్, నరసింహారెడ్డి,ఏ.పీ.యు.ఎస్ మఠం మండలాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బద్వేల్ సీనియర్ నాయకులు బోరెడ్డి రఘునాథరెడ్డి, కృష్ణారెడ్డి,రాజేష్,గురు ప్రసాద్,మల్లికార్జున రెడ్డి,అనాల నరసింహ ప్రసాద్,నానబాల శ్రీనివాసులు,నందగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి:ఏపీ జేఏసీ

## పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పణ

**పీలేరు మన జనప్రగతి జూలై 05:-** ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపీ జేఏసీ (అమరావతి) అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.జిల్లా జేఏసీ చైర్మన్ ఎం.వేణుగోపాల్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగుల పక్షాన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి,పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు



సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని, వైద్య, ఆరోగ్య శాఖలో తొలగించబడిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు గురుకుల సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అలాగే మెమో57 ప్రకారం అర్హులైన 11 వేల మంది ఉద్యోగులకు సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డి.వి. రమణ ఆదేశాల మేరకు ఈ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తక్షణమే పీఆర్సీ కమిటీని నియమించి,మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే సిఫారసు చేయాలని కోరారు.జులై 26లోపు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీనివాసన్, రెడ్డెప్ప నాయుడు, సి. బాబు రెడ్డి, వెంకట రమణ రెడ్డి, ఈశ్వర్ ప్రసాద్, నాగేశ్వర్, వెంకట రమణ, మురళి, మనోహర్, శివప్రసాద్, రమేష్ బాబు, బాలకృష్ణ, రెడ్డి వరప్రసాద్, మంజునాథ్ పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పటిష్టంగా పూర్తి చేయాలి

**డిజిటలైజేషన్ వేగవంతం చేసి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి**

**మదనపల్లి,కురబలకోటలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లి మన జనప్రగతి జూలై 05:-**జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకత, నిష్పాక్షికతతో నిర్వహించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం మదనపల్లి మండలం చిప్పిలి గ్రామం, కురబలకోట మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తున్న సర్వే, ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి పౌరుడి



పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయడంతో పాటు, కొత్తగా అర్హత పొందిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, మరణించిన వారి వివరాలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తెలిపారు.సేకరించిన సమాచారాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేసి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలని ఆదేశించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం ప్రజాస్వామ్య ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.బీఎల్ఓలకు అప్పగించిన విధులను వారే స్వయంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వ్యక్తులకు బాధ్యతలు అప్పగించరాదని స్పష్టం చేశారు.అలాగే ఓటర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమానత్వం, నిష్పాక్షికతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను వెంటనే పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు కూడా ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలనలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల శాఖ అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ ఒక వరం.

## రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి.

**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 05:-**సీఎం చంద్రబాబు దూరదృష్టితో రాయలసీమలో పారిశ్రామిక విప్లవంకు నాంది పలుకుతోందని పెట్టుబడుల ప్రవాహంతో అభివృద్ధి పథంలో స్వర్ణాంధ్ర ఆంధ్రప్రదేశ్ గా మారనందునదని,యువతకు ఉపాధి..రాష్ట్రానికి ప్రగతి..ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అనిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రవాణా,యువజన,క్రీడాశాఖల మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి క్యాంపు కార్యాలయం నుండి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.రాయలసీమలో రూ.16,350 కోట్ల పెట్టుబడితో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం ఈ ప్రాంత అభివృద్ధిలో చారిత్రాత్మక



ఘట్టమని మంత్రి పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, రాయలసీమ పారిశ్రామిక ప్రగతికి కొత్త దిశ లభిస్తుంద న్నారు.పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడం,యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించడం అనే లక్ష్యాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో పనిచేస్తున్నారని మంత్రి కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గెలుచుకుంటోందని తెలిపారు.రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన భారీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని,ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి,యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా,ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## డీఎస్పీ నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మంచూరు సూర్యనారాయణరెడ్డి



**పోరుమామిళ్ల/చెన్నూరు మన జనప్రగతి జులై 05:-** చెన్నూరు మండలం చిన్నమాచుపల్లిలోని ద్వారకా టౌన్‌షిప్‌లో మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు మంచూరు సూర్యనారాయణరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో వారు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.గృహ ప్రవేశ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు పాల్గొని డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

## అటవీ ప్రాంతంలో అదుపుతప్పి బోల్తాపడిన మినీ లారీ..

**- పెను ప్రమాదం నుంచి డ్రైవర్ సురక్షితం**



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 05:-**సిద్ధవటం – బద్వేల్ ప్రధాన రహదారిలోని అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి బొలెరో ట్రాలీ వాహనం అదుపుతప్పి కల్వర్టు వద్ద బోల్తాపడిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ రాజేష్‌కు స్వల్ప గాయాలు మాత్రమే కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం..కావలి నుంచి కడపకు సూపర్ కేర్ మార్కెట్ ఫ్యాన్సీ స్టోర్లకు నిత్యావసర వస్తువులు సరఫరా చేసి తిరుగు ప్రయాణంలో వస్తుండగా, సాహెబ్ బావి సమీపంలోని కల్వర్టు వద్ద మినీ లారీ అదుపుతప్పి బోల్తాపడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై మం డల ఎస్సై హారిక ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**వీరబల్లి మన జనప్రగతి జూలై 05:-**మండల కేంద్రంలో ఓ కారు బీభత్సం సృష్టించింది.ఆదివారం రాయచోటి నుంచి వీరబల్లి కి వెళ్తున్న కారు వీరబల్లిలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద రోడ్డు దాటుతున్న చిన్నారిని తప్పించబోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొట్టి ముందుకు దూసుకెళ్లి పునాదిని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డాడు. కారులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో అక్కడే ఉన్న స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాద ఘటనలో కారు వెనుక భాగం నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటన పై పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి మన జనప్రగతి జూలై 05:-**ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 6వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## సిద్ధవటంలో 53 శాతం ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పూర్తి

- మిగిలిన ప్రక్రియను జూలై 14లోగా వేగవంతం చేయాలి
- బీఎల్‌వోలకు తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆదేశం



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 05:-** మండలంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 53 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యిందని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బీఎల్‌వోల పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. మండలంలో మొత్తం 31,662 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 16,783 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలను డిజిటలైజేషన్ చేసినట్లు వెల్లడించారు. 40 మంది బీఎల్‌వోలు, నలుగురు సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జూన్ 15న ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియ జూలై 14 వరకు కొనసాగుతుందని, మిగిలిన 47 శాతం డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. 2002 ఓటరు జాబితాను 2026 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత పేర్లను ఓటరు జాబితాలో చేర్చడంతో పాటు, మరణించిన, వలస వెళ్లిన, బోగస్ ఓట్లను తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.ప్రజలు బీఎల్‌వోలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## నేడు జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

**అర్జీలను meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే అవకాశం**

**అర్జీల స్థితి తెలుసుకునేందుకు 1100 కాల్ సెంటర్ సేవలు**

**సంబంధిత గ్రామ,మండల,డివిజన్ అధికారులకు అర్జీలు సమర్పించాలని కలెక్టర్ సూచన**



**మదనపల్లి మన జనప్రగతి జూలై 05:-** ప్రజల నుంచి వచ్చే వినతులు,ఫిర్యాదులను సత్వరంగా స్వీకరించి, పారదర్శకంగా పరిష్కరించేందుకు సోమవారం (జూలై 6) ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం – PGRS) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లితో పాటు జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ వినతులను సమర్పించేందుకు తప్పనిసరిగా జిల్లా కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేదని,meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే నమోదు చేసిన అర్జీల ప్రస్తుత స్థితి, పరిష్కార పురోగతి వంటి వివరాలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 మీకోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు.ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారులకు సమర్పించాలని, అధికారులు వాటిని సకాలంలో స్వీకరించి నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో రూ.91 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**- బూదిగుమ్మ - రామసాగరం రహదారి,నూతన వంతెన నిర్మాణానికి భూమిపూజ**





**ఉరవకొండ మన జనప్రగతి జులై 05:-**ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. బెళుగుప్ప మండలం బూదిగుమ్మరామసాగరం ప్రాంతంలో రూ.91 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 18 కిలోమీటర్ల రహదారి నిర్మాణం, నూతన వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ ఆదివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ రహదారి, వంతెన నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతమిస్తుందని పేర్కొన్నారు.అనంతరం బూదిగుమ్మ గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభలో పాల్గొన్నారు. సభలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గంగమ్మ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అతికారి కృష్ణ

- ఎగువపేటలో భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ
- రైతుల సంక్షేమం కోసం ప్రార్థనలు





**సిద్ధవటం మన జనప్రగతి జూలై 05:-** మండల కేంద్రంలోని ఎగువపేటలో వెలసిన గ్రామదేవత శ్రీ గంగమ్మ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ శ్రేయస్సు, సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ...సకాలంలో వర్షాలు కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, రైతు కుటుంబాలు సిరిసంపదలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి, రాయలసీమ జిల్లాల పురోగతి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అతికారి చిన్న వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబీ),పసుపులేటి గంగయ్య, విజయ్‌తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.ఈ రూపం దినపత్రికల్లో ప్రచురించే తటస్థ వార్తా శైలికి అనుగుణంగా ఉంటుంది.

## రుచికి, శుచికి, శుభ్రతకు చిరునామా.. కడపలో "జమీందార్ హోటల్" ప్రారంభం



**కడప మన జనప్రగతి జూలై 05:-**కడప నగర ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా జమీందార్ హోటల్ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు హోటల్ నిర్వాహకులు సుబ్బారెడ్డి, జగన్ రాథోడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తమ హోటల్‌లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన ఆర్గానిక్ పదార్థాలతో తయారుచేసిన వెజ్, నాన్‌వెజ్ వంటకాలతో పాటు వివిధ రకాల రుచికరమైన బిర్యానీలు, తందూరి ప్రత్యేక వంటకాలు, ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ సహా అన్ని రకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.అనుభవజ్ఞులైన వంట మాస్టర్లతో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని,కుటుంబ వేడుకలు,శుభకార్యాలు,సమావేశాల కోసం ప్రత్యేక క్యాటరింగ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. రుచి, నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చే తమ హోటల్ సేవలను కడప నగర ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బంధువులు, మిత్రులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా వలసిన టిడిపి తీర్థం పుచ్చుకున్న పలువురు వైసిపి నాయకులు

- ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్న వైనం



**ఓబులవారిపల్లి మన జనప్రగతి జులై 05:-** ఓబులవారిపల్లెకు కంచుకోటగా ఉన్న కొందరు వైసీపీ నాయకులు ఆదివారం కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి మొక్క రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అంచలంచలుగా అభివృద్ధి జరగడంతో టిడిపి పార్టీపై మక్కువ పెంచుకొని ఆ పార్టీకి ఆకర్షితులై టిడిపి పార్టీకి జై కొట్టినట్లు కార్యకర్తలు నాయకులు తెలిపారు టిడిపిలో చేరిన వ్యక్తులు నూక పాపు గారి శ్రీనివాసులు రెడ్డి బాబుల్ రెడ్డి విశ్వనాథరెడ్డి మురళి మనోహర్ రెడ్డి కంచర్ల నారాయణరెడ్డి కంచర్ల విశ్వనాథరెడ్డి కంచర్ల శివారెడ్డి పోలి రాజారెడ్డి కంచర్ల నారాయణరెడ్డి నందలూరు హరికృష్ణ రెడ్డి మరి కొంతమంది కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి కోపానందరెడ్డి ఆయన సతీమణి మొక్క వరలక్ష్మి టిడిపి యువ నాయకులు బొక్క సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకొని పార్టీకి అండదండగా పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని మా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు శ్వాస ఉన్నంతవరకు ముఖారోపానంద రెడ్డి అడుగుజాడల్లో ఆయన కోసమే పని చేస్తామని కొంతమంది కార్యకర్తలు తెలిపారు అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వే కోడూరు రూపురేఖలు మారాయని ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ సేవల కింద సీఎం రిలీఫ్ ఫండ్ అర్హత కలిగిన వారికి అలాగే విద్యా దీవెన రైతు భరోసా గ్రామీణ ప్రాంతాలలో లింక్ రోడ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఓబులి శ్రీధర్ రెడ్డి రవిచంద్ర రెడ్డి మరియు తల్లిశీ వెంకటరమణారెడ్డి మున్నాటి వాసుదేవ రెడ్డి మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు లింగిరెడ్డిపల్లి శివారెడ్డి ఓబిలి శ్రీనివాసరెడ్డి మరియు మహిళా కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం: వేంపల్లె సిఐ నరసింహులు






**వేంపల్లె మన జనప్రగతి జూలై 05:–** మహిళల భద్రతే పోలీసుల లక్ష్యమని వేంపల్లి పట్టణ సీఐ నరసింహులు అన్నారు. స్థానిక పులివెందుల రోడ్ లోని ఎంఏహెచ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం విద్యార్థులు, మహిళా గ్రూపులకు మహిళల భద్రతపై పోలీస్ శాఖ తీసుకుంటున్న కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కానీ, వేంపల్లి పట్టణంలో గాని ఎవరైనా మహిళలను వేధింపులకు గురి చేస్తే తమ దృష్టికి తేవాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ క్రైమ్స్, శక్తి యాప్, డయల్ 112, సీఐ మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. సదస్సులో ఎస్సైలు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్, భాజాపా మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా తొగట వీర క్షత్రియ సంఘం కడప జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 05:–** ప్రొద్దుటూరులోని వసంతపేట శ్రీ చౌడేశ్వరి దేవి తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం తొగట వీర క్షత్రియ సంఘం కడప జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోడెం వీరాంజనేయ ప్రసాద్ సమక్షంలో బండారు సూర్యనారాయణ జిల్లా అధ్యక్షుడిగా, చౌడం జొల్లు కొండయ్య కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, బొల్లు సోమశేఖర్ ప్రధాన కార్యదర్శిగా, పల్లా భాస్కర్ కోశాధికారిగా, సుంకర రామచంద్రుడు కార్యనిర్వాహక కార్యదర్శిగా, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, మనిషి తన తల్లిదండ్రులను లేదా కులాన్ని ఎంచుకోలేడని, అది భగవంతుని సంకల్పమని అన్నారు. కులభేదాలు, ఆర్థిక స్థితిగతులకు అతీతంగా కులబాంధవులంతా ఐకమత్యంతో ఉండి, అవసరమైన వారికి అండగా నిలవాలని సూచించారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కడప జిల్లా తొగట వీర క్షత్రియుల ఐకమత్యం, ఆదరాభిమానాలు ఆదర్శనీయమని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పూర్తి చేయలేకపోయిన నియోజకవర్గ, మండల కమిటీలను ఈసారి తప్పకుండా ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిబద్ధతతో కూడిన కార్యవర్గం సహకారంతో జిల్లాలోని ప్రతి నియోజకవర్గం, మండల స్థాయిలో సంఘం కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సంఘంలో పనిచేసే వారికి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. అఖిల భారత తొగట వీర క్షత్రియ సంఘం ఉపాధ్యక్షులు బండారు రఘురామయ్య, మహిళా నాయకురాలు జయశ్రీ, సంఘం నాయకులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన తొగట వీర క్షత్రియ కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణానంతరం ఇద్దరికి వెలుగునిచ్చిన రామలక్షుమ్మ

- సైదాపురంలో కుటుంబ సభ్యుల సేవాభావం..
- నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు అందించే అవకాశం



**తొండూరు మన జనప్రగతి జూలై 05:–** మండల పరిధిలోని సైదాపురం గ్రామానికి చెందిన కోటిరెడ్డి రామలక్షుమ్మ (85) ఆదివారం వయోభారంతో కన్నుమూశారు. ఆమె మరణానంతరం కుటుంబ సభ్యులు సేవాభావంతో నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపే గొప్ప నిర్ణయం తీసుకున్నారు.మృతురాలి కుమారులు పెద్ద కోటిరెడ్డి, చిన్న కోటిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, పద్మనాభ రెడ్డి, కుమార్తె కోటమ్మ, కోడళ్లు లక్ష్మీదేవి, సోమేశ్వరి, సులోచన, పార్వతి, అల్లుడు వెంకటశివారెడ్డి తదితర కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. అనంతరం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజుకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ డి.వై. కుళ్లాయప్ప నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ రాఘవేంద్ర, సేవాసమితి ప్రతినిధులతో కలిసి సైదాపురం చేరుకుని మృతురాలి పార్థివ దేహం నుంచి రెండు కార్నియాలను విజయవంతంగా సేకరించారు. వాటిని హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో ఈ కార్నియాలను ఇద్దరు అంధులకు అమర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, "నేత్రదానం మహాదానం. మరణానంతరం కూడా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉంటుంది. సమాజంలో నేత్రదానంపై మరింత అవగాహన పెరగాలి. ప్రతి కుటుంబం నేత్రదానం పట్ల సానుకూల దృక్పథంతో ముందుకు వస్తే వేలాది మంది అంధులకు చూపు ప్రసాదించవచ్చు" అని అన్నారు. రామలక్షుమ్మ కుటుంబ సభ్యులు శోకసంద్రంలోనూ సమాజ హితం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ పెద్దలు, బంధువులు, సేవాసమితి ప్రతినిధులు అభినందించారు. వారి సేవా దృక్పథం మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.

# దళిత గ్రామాలలో కుల వివక్షత పై ప్రత్యేక శ్రద్ధ వహించండి

- నూతన సిఐని కలిసిన ఎం.ఆర్.పి.ఎస్,ఎం.ఎస్.పి నాయకత్వం



**పీలేరు మన జనప్రగతి జులై 05:–** పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి వెంకటేశ్వర్లు ను ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్ ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి యువనాయకత్వం తో నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలోని ఎస్సీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పారదర్శంగా పరిష్కరించాలని మారుమూల గ్రామాల్లో నేటికీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అగ్రవర్ణాల చేత అనేక రకాలుగా వివక్షతకు గురవుతున్నారని గ్రామాల్లో అవేర్నెస్ ప్రోగ్రాం లు నిర్వహించి వివక్షతను రూపు మాపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేజర్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మా ఎస్ ఐ లోకేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో గ్రామాల్లో వీలైనంత త్వరగా అవగాహన సదస్సు నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కలిగించి వివక్షత, అసమానతలు రూపుమాపేందుకు చర్యలు చేపడతామని గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉత్తమమైన మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ పీలేరు మండలం అధ్యక్షులు రెడ్డి కుమార్, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) మండల అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకులు బండ్ల వంక పివి రమణ, వెంకటరమణ, మురళి, ఎమ్మార్పీఎస్ యూత్ పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి నరసింహులు, యువ నాయకులు రాము, లక్ష్మణ్,పవన్, తరుణ్, నరేష్, రూపేస్, హరీష్, సాయి, నాని, హర్ష, చరణ్, సోమేశ్, పాల్గొన్నారు.

## ఉరవకొండలో 8 గంటల విద్యుత్ అంతరాయం



**ఉరవకొండ మన జనప్రగతి జూలై 05:–** ఉరవకొండ పట్టణంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు ఎనిమిది గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇబ్బందులు తలెత్తినట్లు స్థానికులు తెలిపారు.విద్యుత్ అంతరాయం కారణంగా తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడింది.మోటార్లు పనిచేయక కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా సక్రమంగా జరగలేదని ప్రజలు పేర్కొన్నారు. ఒకేసారి విద్యుత్, తాగునీటి సమస్యలు తలెత్తడంతో పట్టణవాసులు అసౌకర్యానికి గురయ్యారు.విద్యుత్ సరఫరా నిలిచిపోవడానికి గల కారణాలపై అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం అందలేదని స్థానికులు తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ముందస్తు సమాచారం అందించే వ్యవస్థను బలోపేతం చేయాలని వారు కోరుతున్నారు.విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు.

## ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థకు జె.బి ఫౌండేషన్ అవార్డు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 05:–** పట్టణానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న విశిష్ట సామాజిక సేవలను గుర్తిస్తూ,కడపలోని జె.బి హాస్పిటల్ నిర్వాహకుడు, జె.బి. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ జహంగీర్ భాషా (ఆర్థోపెడిక్) ఆదివారం సంస్థకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జహంగీర్ భాషా మాట్లాడుతూ, సమాజంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను జె.బి. ఫౌండేషన్ తరఫున సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. వైద్యుడిగా సేవలందించడమే కాకుండా,జె.బి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి లభిస్తున్న ప్రతి అవార్డు సంస్థకు అండగా నిలుస్తున్న దాతలు,సభ్యులందరికీ చెందుతుందని పేర్కొన్నారు. సంస్థ సభ్యుల సహకారం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. తమ సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించిన డాక్టర్ జహంగీర్ భాషాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్.అండ్.బి.రహదారి పై గాలికి కూలిన భారీ వృక్షం





**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 05:–** బొమ్మనహాల్ మండల కేంద్రాల్లో ఆర్,అండ్,బీ ప్రధాన రహదారిపై వృక్షాలు నేలకొరిగాయి,ఈ సంధర్భంగా బొమ్మనహాల్ మీదుగా కళ్యాణదుర్గం,కనేకల్లుకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది,విద్యుత్ తీగలపై పడటంతో ఒక్కసారిగా విద్యుత్ స్తంభాలు కూలి కిందకు పండింది దీంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రాకపోకల ప్రయాణికులు కళ్యాణదుర్గం,కనేకల్లు, బొమ్మనహాల్ మీదుగా బళ్లారికి రాకపోకలు ఆగిపోవడంతో వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి,అదృష్టవశాత్తూ ఘటన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు,అయితే చెట్టు రోడ్డుపై పడిపోవడంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, సమాచారం అందుకున్న స్థానికులు,సంబంధిత అధికారులు చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు,భారీ గాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## పదో వార్డులో భక్తిశ్రద్ధలతో ఘనంగా చిన్న మొహరం వేడుకలు



**ఉరవకొండ మన జనప్రగతి జులై 05:–** ఉరవకొండ పట్టణంలోని 10వ వార్డులో చిన్న మొహరం వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంలను పూలతో,రంగురంగుల వస్త్రాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తులు అలంలను తమ భుజాలపై మోసుకుంటూ వార్డు ప్రధాన వీధుల గుండా సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు.వేడుకల్లో చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో ప్రార్థనలు చేశారు. డప్పుల నాదం, ప్రార్థనలు, భక్తుల జైజై ధ్వానాలతో వార్డు అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అలంలకు పూలమాలలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.చిన్న మొహరం వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మతసామరస్యాన్ని చాటడం విశేషంగా నిలిచింది. స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు పెద్దలు, యువకులు వేడుకల నిర్వహణలో చురుకుగా పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 05:–** నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముల్లంగి నాగమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించనున్నట్లు,మండల ఎంపిడివో విజయభాస్కర్ తెలిపారు,ఈ సమావేశానికి మండలంలో ఉన్న అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు,అదేవిదంగా మండల అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వివిధ శాఖల పురోగతి,ప్రజా సమస్యలపై సమావేశంలో సమీక్ష నిర్వహించనున్నట్లు ఎంపిడివో విజయభాస్కర్ వెల్లడించారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన కర్నూలు పోలీసులు





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 05:–** జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్టం చేయడంలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారితో పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు వారికి చట్టాలను గౌరవిస్తూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలని సూచించారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవిస్తూ శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు.అదేవిధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి నేరాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. నేరాల నివారణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు ఇటువంటి కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.

# పదవి విరమణ చరిత్రలో ఓ మైలురాయి

- ఉపాధ్యాయ వృత్తి ఎంతో విశిష్టమైనది.
- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి




**వేంపల్లె మన జనప్రగతి జులై 05:–** ప్రతి ఉద్యోగి పదవి విరమణ చరిత్రలో ఓ మైలురాయి గా నిలిచిపోతుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయురాలు సుకన్య పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగం ఎంతో విశిష్టమైనదని, అందులో ఉపాధ్యాయ వృత్తి మరింత విశిష్టమైనదని తెలిపారు. పదవి విరమణ అనంతరం సమాజ హితం, సేవా రంగం, మానవత విలువల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తన ఉపాధ్యాయ వృత్తిలో 36 ఏళ్ల పాటు సేవలు అందించడం పట్ల ఉపాధ్యాయురాలు సుకన్య ను తులసిరెడ్డి అభినందించారు. అలాగే దంపతులు సుకన్య,సింగా రెడ్డి నరసింహారెడ్డి లను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేదిక పై వేంపల్లె టీడీపీ మండల పరిశీలకులు అజ్జు గుట్టు రఘునాథ్ రెడ్డి,వేంపల్లె టీడీపీ మండల కన్వీనర్ సింగా రెడ్డి రామమునిరెడ్డి, డా.ఎస్.ఎఫ్ బాషా, ఎస్టీయూఏపి జిల్లా అధ్యక్షుడుసంగమేశ్వర రెడ్డి, తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై సవాల్... దమ్ముంటే చర్చకు రండి: మంత్రి సవిత

- రూ.3.60 కోట్లతో పూర్తీ చేసిన రోడ్డులను ప్రారంభించిన మంత్రి సవిత
- ఎన్నికల్లో ఇచ్చిన మాటను చేతల్లో చూపిస్తున్నాం



**రొద్దం//సత్యసాయి జిల్లా మన జనప్రగతి జూలై 05:–** పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానేసి, వాస్తవాలతో మాట్లాడాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత & జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత అన్నారు. అభివృద్ధిపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు.రొద్దం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు ప్రారంభించారు. బీదానపల్లి నుంచి కంబాలపల్లి వరకు రూ.2.80 కోట్లతో బీటీ రోడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. మాటలతో కాలక్షేపం చేసే రాజకీయాలు మావి కావు. చేసిన అభివృద్ధి కనిపించకపోతే కళ్లకు గంతలు కట్టుకున్నట్టే. పెనుకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై దమ్ముంటే బహిరంగ చర్చకు రండి. మేము చేసిన పనులే మా బలం, ప్రజలే మా న్యాయనిర్ణేతలు అని అన్నారు.గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లో నేడు కోట్ల రూపాయలతో రోడ్లు, తాగునీటి పథకాలు, విద్యా సంస్థలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టేడియం అభివృద్ధికి కృషి...: ఎంపీ బలరాం నాయక్



**మహబూబాబాద్ మన జనప్రగతి జూలై 05:**

స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తెలిపారు.ఆదివారం పార్లమెంట్ కేంద్రంలోని ఎన్టీఆర్ ( స్టేడియంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మార్నింగ్ వాక్ చేశారు.ఈ సందర్భంగా స్టేడియానికి వచ్చే వాకర్స్ అందరితో కలిసి నడుస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాకర్స్ తమ స్టేడియంలో ఉన్న పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలన్నింటినీ ఓపికగా విన్న ఎంపీ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.**ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్** గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ ప్రత్యేక నిధుల నుంచి స్టేడియం ముందు బాగాన పహరీ గోడ (రక్షణ గోడ) కట్టించినందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు ఎంపీ బలరాం నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధిపై ఆత్మపరిశీలన చేసుకోండి

- వైకాపాకు మంత్రి నారాయణ సూచన



**నెల్లూరు, మన జనప్రగతి, జూలై 05:–** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధిని పోల్చుకుని విమర్శలు చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచించారు.ఆదివారం నెల్లూరులో పర్యటించిన మంత్రి కాలువల ఆధునీకరణ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. నారా లోకేష్ విజన్ మేరకు 15 ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని, వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ స్కూల్‌ను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రూ.50 కోట్లతో చేపట్టిన 15 ప్రధాన డ్రైన్ల పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తోందని అన్నారు.పర్యటన సందర్భంగా నెల్లూరు మూలాపేట బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో మంత్రి నారాయణ, అబ్దుల్ అజీజ్‌తో కలిసి క్రికెట్ ఆడి విద్యార్థులను అలరించారు.

# వెంకయ్య నాయుడు జీవితం స్ఫూర్తిదాయకం: మంత్రి నారాయణ




**నెల్లూరు మన జనప్రగతి జూలై 05:–** నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన పుస్తక పరిచయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, వెంకయ్య నాయుడు గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. రెండు సార్లు కేంద్ర మంత్రిగా కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని, ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తన అపార అనుభవంతో రాజ్యసభలో అనేక కీలక బిల్లులు ఆమోదం పొందేలా కీలక పాత్ర పోషించారని కొనియాడారు.అమృత్ 0.1 పథకాన్ని ప్రారంభించిన నాయకుడు వెంకయ్య నాయుడేనని గుర్తు చేసిన మంత్రి, ప్రస్తుతం అమృత్ 2.0 ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించిన ఘనత కూడా వెంకయ్య నాయుడిదేనని పేర్కొన్నారు.తన అభ్యర్థన మేరకు ఆంధ్రప్రదేశ్‌కు 7 లక్షల టిడ్కో ఇళ్లను కేటాయించారని, నెల్లూరు అభివృద్ధి కోసం "నా నెల్లూరు" డాక్యుమెంట్ రూపొందించడంతో పాటు "నెల్లూరు నెస్ట్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అదే స్ఫూర్తితో తాను ప్రస్తుతం నెల్లూరు అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు.వెంకయ్య నాయుడు నుంచి క్రమశిక్షణ, నిబద్ధత వంటి విలువలను నేర్చుకున్నానని పేర్కొన్న మంత్రి నారాయణ, ఆయన జీవిత చరిత్రపై రచించిన పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని పిలుపునిచ్చారు.

# గల్లంతైన మత్స్యకారుల్లో ఒకరు సురక్షితం

- మరో ఆరుగురి కోసం గాలింపు కొనసాగుతోంది






**అమరావతి మన జనప్రగతి జూలై 05:–** విశాఖపట్నం నుంచి వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల్లో ఒకరిని సురక్షితంగా రక్షించినట్లు రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సముద్రంలో ప్రయాణిస్తున్న ఎంవీ యూనివర్స్ వెల్తీ మర్చంట్ నౌక సిబ్బంది మత్స్యకారులను గుర్తించి, లైఫ్ రింగులు, తాళ్ల సహాయంతో ఒకరిని రక్షించారు. ప్రతికూల వాతావరణం కారణంగా మిగిలిన వారిని వెంటనే రక్షించడం సాధ్యపడలేదన్నారు.మరో ఆరుగురు మత్స్యకారుల కోసం భారత కోస్ట్ గార్డ్, నేవీ, మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.అలాగే ఒడిశా తీరంలో సాంకేతిక లోపంతో చిక్కుకున్న విశాఖకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోటులో ఉన్న బోటు యజమానితో పాటు 10 మంది మత్స్యకారులను ఒడిశా మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు సురక్షితంగా రక్షించినట్లు మంత్రి వెల్లడించారు. సకాలంలో స్పందించిన ఒడిశా ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పటిష్టంగా పూర్తి చేయాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్



**మదనపల్లి మన జనప్రగతి జూలై 05:–** జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మదనపల్లి మండలం చిప్పిలి గ్రామం, కురబలకోటలో జరుగుతున్న ఎస్ఐఆర్ సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయడంతో పాటు, కొత్త ఓటర్లు, చిరునామా మారిన వారు, మరణించిన వారి వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు.సేకరించిన సమాచారాన్ని వెంటనే డిజిటలైజేషన్ చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని ఆదేశించారు. బీఎల్ఓలు తమ విధులను స్వయంగా నిర్వహించాలని, ప్రజల ఫిర్యాదులను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎన్నికల శాఖ అధికారులు, తహసీల్దార్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుంది: ఎంపీ మిథున్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 05:–**పార్టీ కష్టకాలంలో అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు.గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల పరిరక్షణ సమితి కోఆర్డినేటర్‌గా సిబ్యాల విజయభాస్కర్‌కు బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఆయన ఎంపీ మిథున్ రెడ్డితో పాటు అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబద్ధతతో పనిచేసిన ప్రతి కార్యకర్త సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుందని, వారికి తగిన గుర్తింపు, బాధ్యతలు కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె. నారాయణ, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్ర నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సుఖవాసి శ్యాంకుమార్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాలే వెంకటరమణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీలర్ రమేష్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**రామాపురం మన జనప్రగతి జూలై 05:**రామాపురం మండలం చిట్లూరు గ్రామం మాలపల్లికి చెందిన డీలర్ రమేష్ గుండెపోటుతో అనారోగ్యానికి గురై శనివారం సాయంత్రం మృతి చెందారు.ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వెంటనే రమేష్ నివాసానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరినాథ్, మాజీ సర్పంచ్ మురళి రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరిశంకర్ రెడ్డి, సర్పంచ్ ఆది రెడ్డి, శంకర్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి బాటలో తనయుడు

- కార్యకర్తలకు అండగా వేమవరపు సుధీర్ బాబు



**రామన్నపేట మన జనప్రగతి జూలై 05:**రామన్నపేట మండలం ఉత్త టూరు గ్రామానికి చెందిన బందెల లింగస్వామి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం 5000, వేల రూపాయలు అందించిన జనంపల్లి మాజీ ఎంపిటిసి వేమవరపు సుధీర్ బాబు కార్యకర్తలు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జంగిల్ సైదులు, సీనియర్ నాయకులు కోళ్ల కిషన్, మాజీ సర్పంచ్ కుల స్వామి, ఐదో వార్డ్ మెంబర్ పోతుల స్వామి, బిఆర్ఎస్ యూత్ యువ నాయకులు మేడి రాజు, లక్ష్మణ్, గణేష్,పోతుల ఎల్లయ్య, అనిల్, రాము తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

**రామన్నపేట మన జనప్రగతి జూలై 05:** నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలోని కేతేపల్లి మండలం భీమా వరం గ్రామానికి చెందిన యూత్ నాయకులు బండి సంతోష్ రెడ్డి సోదరుడు శ్రీకాంత్ రెడ్డి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమవరం మాజీ ఎంపీటీసీ బడుగుల రవీందర్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగుల శేఖర్, బచ్చయ్య, జగన్, కోట శీను, గుడపూరి ప్రభాకర్, గోవర్ధన్, కోటిరెడ్డి, సంతోష్ రెడ్డి, పార్థు, పాపిరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ రాజకీయ కుట్ర

**మోడీ బిజెపి మాలల పట్ల చిన్నచూపు తగదు**

**59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు**

**ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో చట్టం చేయాలి**

**విలేకరుల సమావేశంలో మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**



**ఖమ్మం, ప్రతినిధి మన జనప్రగతి జూలై 05:** ఎస్సీ వర్గీకరణ పేరుతో మోడీ బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తుందని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... మోడీ బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు రేపుతుందని, మాలల పట్ల చిన్న చూపు చూస్తూ మాల సామాజిక వర్గాన్ని అణచి వేసేందుకు కుట్ర చేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నామమాత్రంగా అమలు చేస్తున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి లు 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలను తడి గుడ్డతో గొంతులు కోస్తుందని ఆరోపించారు. సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు అని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. దళితుల ఐక్యతపై కుట్ర చేయటం మానుకోవాలని, మాల వర్గం పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరైనది కాదని పేర్కొన్నారు. మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకూడదని, పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణం అన్నారు. తప్ప జాతి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని, దీనిని ఎదుర్కొనేందుకు మాలలు సిద్ధంగా ఉండాలని, తమ జాతి ఉనికిని కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జా శరత్ మోహన్ దాసరి రమేష్, బీరం సతీష్ కుమార్, , పలిగిరి కనకరాజు,వేచల దారా నూకరాజు, లింగాల రవికుమార్, వీరభద్రం,కామా ప్రభాకర్, అమ్మడాల ఉపేంద్ర కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచించినందుకే పాలాభిషేకాలా? మొర్రి రాజు యాదవ్




**మల్లంపల్లి మన జనప్రగతి జూలై 05:** ఎన్నికల సమయంలో రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా అమలు చేయకుండా రైతులను మోసం చేసినందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పాలాభిషేకాలు చేసుకుంటోందా అని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యువజన అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతుబంధు అందిస్తామని నమ్మబలికిందని, కానీ ప్రస్తుతం రూ.12 వేలకే పరిమితం చేసి రైతులకు అన్యాయం చేస్తోందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతులు కష్టపడి పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో పాటు కొనుగోలు చేసిన పంటకు సకాలంలో చెల్లింపులు చేయడంలో కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రైతాంగాన్ని పట్టించుకోకుండా వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్తం చేస్తున్న ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుబంధు పూర్తిస్థాయిలో అందరికీ అమలు కాకముందే ప్రభుత్వం అన్ని హామీలు నెరవేర్చినట్లుగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. వర్షాకాలంలో రైతులకు ఎలాంటి కొరత లేకుండా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ప్రస్తుతం కొన్ని వరి వంగడాలకు మాత్రమే మద్దతు ధర వర్తింపజేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన తర్వాతే సంబరాలు చేసుకోవాలని, ప్రజల కోసం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం కాకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయకపోతే రైతులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చీదర సంతోష్, వార్డు సభ్యుడు ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాల్లోనూ సేవా బంధాల సుగంధం

**- గ్రామీణ వైద్యుల ఐకమత్యానికి పెద్దమనగాల వివాహ వేడుక సజీవ సాక్ష్యం**

**- ఒక కుటుంబంగా నిలిచి ఆనందాలను పంచుకుంటూ సమాజానికి స్ఫూర్తిగా గ్రామీణ వైద్యులు**

**- తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్**





**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జూలై 05:** మనిషి జీవితంలో సుఖదుఃఖాలను పంచుకునే ఆత్మీయ బంధాలే నిజమైన సంపద అని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యుల కుటుంబాలు అపూర్వమైన అనుబంధాలకు, పరస్పర ప్రేమాభిమానాలకు, సేవా స్ఫూర్తికి ఒక ప్రతీక అన్నారు. ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలం, పెద్దమనగాల గ్రామంలో సీనియర్ గ్రామీణ వైద్యులు రొంటే రామలింగం కుమారుడి వివాహ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. వైద్య సేవల ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిత్యం నిమగ్నమై ఉండే గ్రామీణ వైద్యులు, వ్యక్తిగత జీవితాల్లోనూ ఒకరికొకరు అండగా నిలుస్తూ, ఒకే కుటుంబ సభ్యుల్లా మమేకమవడం ఈ వేడుకలో స్పష్టంగా కనిపించిందన్నారు. ఆనందాలను పంచుకోవడం, ఆప్యాయతలను వ్యక్తపరచడం, పరస్పర సహకారాన్ని చాటడం ద్వారా గ్రామీణ వైద్యుల మధ్య ఉన్న బంధం మరింత బలపడిందన్నారు. ఈ వివాహ మహోత్సవానికి తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నరపు నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మర్రి నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారుతి సంపత్, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు టీవీ చారి, కొనిజర్ల మండల కార్యవర్గ సభ్యులు దోర్నాల లోకేష్, సీనియర్ గ్రామీణ వైద్యులు నాగేంద్రబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ వైద్యుల మధ్య నెలకొన్న ఐకమత్యం కేవలం సంఘటిత శక్తికే పరిమితం కాదని, అది కుటుంబ బంధాలకంటే గొప్పదైన ఆత్మీయ అనుబంధమని పేర్కొన్నారు. ఏ కుటుంబంలో శుభకార్యం జరిగినా అందరూ కలిసి పాల్గొని బాధ్యతను పంచుకోవడం, ఆనందాన్ని రెట్టింపు చేయడం గ్రామీణ వైద్యుల సంస్కృతికి ప్రతీక అని తెలిపారు. ప్రజలకు సేవ చేస్తూనే, పరస్పరం సహకరించుకోవడం ద్వారా సమాజంలో సోదరభావాన్ని పెంపొందించడం గ్రామీణ వైద్యుల ప్రత్యేకత అని వారు అన్నారు. ఇలాంటి ఐకమత్యం సమాజానికి మేలుకరంగా మారడమే కాకుండా యువతకు విలువలు, బాధ్యతలు, కుటుంబ అనుబంధాల గొప్పతనాన్ని తెలియ జేస్తుందని అభిప్రాయ పడ్డారు. వివాహ వేదిక ఆప్యాయ పలకరి ంపులు, చిరునవ్వులతో, శుభాకాంక్షలతో కళకళలాడి ంది. సహచర వైద్యుల రాకతో రొంటే కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరి ఇంటి శుభకార్యాన్ని అందరి పండుగగా భావించే ఈ సంస్కృతి గ్రామీణ వైద్యుల ఐకమత్యానికి చిరస్థాయిగా నిలిచే నిదర్శనంగా మారింది. సేవే ధర్మంగా, మానవత్వమే మార్గద ర్శకంగా, సోదరభావమే బలంగా ముందుకు సాగుతు న్న గ్రామీణ వైద్యుల ఈ ఐక్యత సమాజ నిర్మాణానికి మరింత బలాన్ని చేకూర్చాలని పలువురు ఆకాంక్షించారు.

# అంజి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యాచరణ సమావేశం

- జూలై 7న ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపు
- అన్ని డివిజన్లలో జెండా ఆవిష్కరణ, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం
- ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకుల పిలుపు





**ఉప్పల్ మన జనప్రగతి జూలై 05:** జూలై 7న న జరిగే 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నాచారంలో ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యాచరణ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ మాట్లాడుతూ,నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చదువుల్లో ప్రతిభ కనబర్చిన అణగారిన వర్గాల విద్యార్థులను సన్మానించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నాలుగు దశాబ్దాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాన్ని కొనసాగిస్తూ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బండారి సాయి మాదిగ, చోళ రమేష్ మాదిగ, చేవెళ్ల రమేష్, మల్లయ్య, బ్రమ్మ, అజయ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యరహిత పర్యావరణాన్ని భావితరాలకు అందించాలి



**హైదరాబాద్, మన జనప్రగతి జూలై 05:** భావితరాలకు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని నారాయణ ఈ టెక్నో విద్యా సంస్థల జనరల్ మేనేజర్ కె.గోపాల్ రెడ్డి అన్నారు. నారాయణగూడ నారాయణ ఈ టెక్నో హైస్కూల్లో ప్రిన్సిపాల్ విశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఘనంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వాయు, శబ్ద కాలుష్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటారు. ప్రకృతిని కాపాడాలిసన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యం, వాతావరణం అందించే మొక్కలు పెంపకం అత్యంత అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. మొక్కల పెంపకం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పరమేశ్వర్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండవ డివిజన్ తీగలగుట్టపల్లిలో సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ మన జనప్రగతి జూలై 05:** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రెండవ డివిజన్ పరిధిలోని తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న అపార్ట్మెంట్ ఆవరణలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, యువతలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి కాలనీలో ఇలాంటి ప్రజా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిరంతరం సహకారం అందిస్తున్నారని తెలిపారు. మలయప్ప ఫౌండేషన్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఈ ఓపెన్ జిమ్‌ను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు, రెండవ డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టెట్ పై భయాందోళనలు వద్దు

### టెట్ కోచింగ్‌లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్




**బద్వేలు మన జనప్రగతి జులై 05:**–ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పై భయాందోళనలు వీడాలని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టెట్ ఉచిత కోచింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎన్సీటిఈ మార్గదర్శకాలకు అనుగుణంగా 2028 ఆగస్టు 31 లోపు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులంతా టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాల్సి ఉందని, దీనిపై కొందరు ఉపాధ్యాయులలో ఆందోళన నెలకొని ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యాబోధన ఒకవైపు, కుటుంబ బాధ్యతలు మరొక వైపు చూస్తూ టెట్ పరీక్షకు ప్రిపేర్ కావడం ఇబ్బందికరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టేందుకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల్లో ఉపాధ్యాయులకు ఉచిత కోచింగ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలకవర్గాలు సుప్రీంకోర్టు తీర్పును కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఉత్తీర్ణతను తప్పనిసరి చేయడం సహేతుకం కాదన్నారు. బోధనలో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఉపాధ్యాయులలో నెలకొని ఉన్న ఆందోళనను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్యాహక్కు చట్టం 23 (1) కి సవరణ చేపట్టి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలోపు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహించాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులంతా టెట్ పరీక్ష పై దృష్టి కేంద్రీకరించి, సన్నద్ధతకు సమయం వెచ్చిస్తే పాఠశాలల్లో విద్య బోధన కుంటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. యుటిఎఫ్ ఒకవైపు టెట్ పరీక్ష రద్దుకు పోరాటాలు చేస్తూనే మరోవైపు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా టెట్ ఉత్తీర్ణత పొందేందుకు కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. టెట్ ఉత్తీర్ణతపై ఉపాధ్యాయులెవరూ ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని, ఉపాధ్యాయులు టెట్ పాస్ అయ్యేందుకు అవసరమైన కృషిని యుటిఎఫ్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. టెట్ పరీక్ష సులభంగా పాస్ అయ్యేందుకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నామ మాత్రపు ఖరీదుతో పుస్తకాలు రూపొందించి అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో పేరెన్నికగన్న నిపుణులైన ఫ్యాకల్టీతో కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తరగతులలో టెట్ బోధకులు బి.మస్తాన్ ఖాన్ ట్రై మెథడ్స్ బోధించారు. బోధనా పద్ధతుల్లోని విధానాలను విశ్లేషణాత్మకంగా వివరించారు. టెట్ ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన విధానాలను సులభరీతిలో బోధించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివ ప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎ.లాజరస్, గోపవరం మండల అధ్యక్షులు ఎస్.మస్తాన్ వలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాలా శ్రీనివాసుల రెడ్డి, సి.హెచ్ సాగర్, పాల్గొన్నారు.

# ఎర్రగడ్డపాటి రణక్షేత్రంలో అక్షర యజ్ఞం

### యాదవ వీర భారతం' గ్రంథ ఆవిష్కరణ






**కందుకూరు మన జనప్రగతి జులై 05:**– యాదవ జాతి వీరత్వానికి, త్యాగానికి నిదర్శనమైన ఎర్రగడ్డపాటి రణక్షేత్రంలో మరియు పాలేటి గంగమ్మ తల్లి సన్నిధిలో, అత్యంత పవిత్రమైన రీతిలో 'యాదవ వీర భారతం – కాటమరాజు చరిత్ర' పుస్తకాన్ని అమ్మవారికి మరియు శ్రీ కాటమరాజు స్వామి వారికి కైంకర్యం చేసి, ఘనంగా సమర్పించడం జరిగింది. ఈ చారిత్రక ఘట్టంలో భాగంగా, యాదవ వంశానికి చెందిన మూడు తరాల పూజారులు పాలేటి గంగమ్మ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అమ్మవారికి పుస్తక కైంకర్యం జరిపించారు. అనంతరం భక్తులు, ప్రముఖుల సమక్షంలో వైభవంగా పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏ పి.ఏం.పి. ఏ. రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ ఈ 'యాదవ వీర భారతం' కేవలం అక్షరాల కూర్పు కాదని. ఎనిమిది వందల ఏళ్లుగా జానపదుల గుండెల్లో, కమ్మూ వాయిద్యాల శబ్దాల్లో మారుమ్రోగుతున్న మన పూర్వీకుల వీరగాథలకు ఇది అక్షర రూపమని. వై.ఎస్. యాదవ్ తన తండ్రి గారి అసంపూర్ణ స్వప్నాన్ని, యాదవ జాతి ఆత్మగౌరవ ప్రతీకగా మలచడం అభినందనీయమని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ సెక్రటరీ జనరల్ సెక్రెటరీ దొడ్డక ఆంజనేయ మూర్తి మాట్లాడుతూ ఏ నేల మీదైతే మన వీరులు ధర్మం కోసం, గోసంరక్షణ కోసం తమ నెత్తుటిని చిందించారో... ఆ ఎర్రగడ్డపాటి రణక్షేత్రంలో, పాలేటి గంగమ్మ తల్లి సాక్షిగా ఈ పుస్తకాన్ని సమర్పించడం సముచితమని, ఇది కేవలం పుస్తకావిష్కరణ కాదు, మన మూలాలకు మనం చేస్తున్న వందనమని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోట్ల రామారావు యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో కాటమరాజు జరిపిన సమరం చారిత్రాత్మకమైనదని. ఆ ప్రాంతానికి 'కాటమరాజు జిల్లా'గా నామకరణం చేయాలనేది ఈ జిల్లావాసుల చిరకాల వాంఛ అని, ఈ పుస్తకం ఆ పోరాటానికి బలమైన చారిత్రక ఆధారాలను అందిస్తుందని. మన చరిత్రను మనము గౌరవించుకుంటేనే, రేపటి తరం మనల్ని గుర్తుంచుకుంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ రచయిత వై.ఎస్. యాదవ్ మాట్లాడుతూ, యాదవుల వీరత్వాన్ని, త్యాగాలను అక్షర బద్ధం చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను సగర్వంగా అందిస్తున్నామని, ఈ పుస్తకం త్వరలో ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఆన్లైన్ స్టోర్లలో అందుబాటులోనికి వస్తాయని, లేదా 8374096999 నెంబర్ నందు సంప్రదించిన కొరియర్ ద్వారా పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ఎంపీపీ పద్మజ యల్లేష్ యాదవ్, సీనియర్ న్యాయవాది భారతాల మల్లికార్జునరావు యాదవ్, పాలేటి గంగమ్మ ఆలయ కైంకర్యదారులు, కాటమరాజు చరిత్ర పరిశోధకులు వేణు యాదవ్, సన్నిబోయిన గంగాధర్ యాదవ్, పాలెం శేషంరాజు యాదవ్, వినోద్ శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ: డిఆర్ఓమల్లికార్జునుడు

**కడప మన జనప్రగతి జులై 05:**– జూలై 06వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డి ఆర్ ఓ మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. జూలై 06 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారుప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS)" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయి లో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారుడయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమండయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.




# పేదల ఆరోగ్య పరిరక్షణకే ఉచిత వైద్య శిబిరాలు: మాజీ జెడ్పిటిసి సభ్యుడు డాక్టర్ భాష



**వేంపల్లె మన జనప్రగతి జూలై 05:**–పేదల ఆరోగ్య పరిరక్షణకే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని మాజీ జెడ్పిటిసి సభ్యుడు, పట్టణ ప్రముఖ వైద్యుడు ఎస్ ఎఫ్ భాషా పేర్కొన్నారు. కడప శ్రీ శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, భాషా ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గండి రోడ్డులోని భాషా ఆసుపత్రిలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో గుండె వైద్య నిపుణురాలు అంపాబత్తిని గౌరీ, మూత్రపిండాల వ్యాధి నిపుణులు బైన శ్రీనివాసరావు, చర్మవ్యాధి నిపుణురాలు అంపాబత్తిని జ్యోతి, పాల్గొని 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి బీపీ షుగర్ పరీక్షల తో పాటు ఈసీజీ సేవలను కూడా ఉచితంగానే అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాషా మాట్లాడుతూ వేంపల్లి ప్రాంత పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షించి కడప పట్టణం నుంచి వైద్యులను రప్పించి ఉచిత వైద్య సేవలు ఇప్పిస్తున్నామన్నారు. మానవసేవే మాధవసేవ స్ఫూర్తితో తరచూ తమ ఆసుపత్రిలో ఇలా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎందరో రోగులకు మేలు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ఈ వైద్య శిబిరాలను వినియోగించుకున్నప్పుడే ఆ శిబిరాలకు సార్థకత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు షాహినా, భారత్ మెడికల్స్ అధినేత, వేంపల్లి డిప్యూటీ ఎంపీపీ బాబా షరీఫ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వకపోతే ఓట్ల రద్దు.



**వేంపల్లె మన జనప్రగతి జూలై 05:**–ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లు గడువులోగా ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వకపోతే ఓట్లు రద్దు అయ్యే అవకాశం ఉందని వేంపల్లి తహసిల్దార్ జల్లా శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లి లోని ఇమామ్ నగర్ లో ఆదివారం జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఓటర్లంతా ఎన్యుమరేషన్ ఫారాలు అందించారా లేదా అని ఆయన వీఆర్వో గుంట సుబ్బరాయుడును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు చాలా విలువైన దన్నారు. ఈ విషయంలో బిఎల్వోలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా బి ఎల్ ఓ లకు అందించాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 21న విడుదల అయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాలో ఓటర్ల పేర్లు ఉండవని తద్వారా ఓటు హక్కు కూడా కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఓటరు గుర్తించాలని ఆయన కోరారు, కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పద్మ రాజ్ కుమార్ కుమారుడు పద్మా సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ కంటి ఆసుపత్రిలో 22 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి మన జనప్రగతి బ్యూరో జులై 05:**–రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 22 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వే కోడూరు, సుండుపల్లె, వీరబల్లి, యర్రావా రిపాలెం, కేవీపల్లి, కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, పెద్దమండెం, ఎన్.వి.కుంట, చక్రాయపేట, కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 22 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత, ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి కంటి రోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, న్యాయవాది గాలివీటి పవనిశ్ రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, ఆత్మాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా



**రాయచోటి బ్యూరో మన జనప్రగతి జులై 05:**–హజ్ యాత్రికులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అమలు చేశారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయవాడ ఎంబర్ కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన 33 3మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆ గొప్ప మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు ఈ ఏడాది రాష్ట్రం నుండి సుమారు 2000 మంది హజ్ యాత్రకు వెళ్ళగా వారిలో 333 మంది విజయవాడ నుండి ప్రయాణించిన వారికి అదనపు భారం తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు గత ప్రభుత్వంలో హజ్ యాత్రికులకు వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా హజ్ యాత్రకు వెళ్లాలంటే ఎంతో ప్రయాసాలకు గురి అయ్యి వెళ్లేవారని వారి యాత్ర సులభతరం చేసేందుకు హైదరాబాదు నాంపల్లి నందు 12 అంతస్తుల హాజీ భవన్ నిర్మించి విమాన సౌకర్యం కూడా నేరుగా హైదరాబాదు నుండి జిద్దాకు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునునాయుడు కి దక్కుతుందని చెప్పారు హజ్ యాత్ర కు వెళ్లిన యాత్రికులు చంద్రబాబు నాయుడు కి గుండెలో నుండి దీవెనలు అందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174